క్లుప్తంగా

ఆలయాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఉరవకొండ: ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయాల అభివృద్ధికి టీటీడీ బోర్డు ద్వారా రూ.60 లక్షలు మంజూరయినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. సోమవారం వజ్రకరూరు మండలం కొనకొండ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం తట్రకల్లులోని సుంకలమ్మ దేవస్థానం, గంజికుంటలోని మారెమ్మ దేవస్థానం, గూళ్యపాల్యంలోని రామాలయం, చాబాలలోని చాబలమ్మ గ్రామ ఆలయం, గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం దేవరపల్లిలోని పెన్నోబులేసు స్వామి ఆలయం, గుంతకల్లు మండలంలోని చింతాలంపల్లిలోని సుంకలమ్మ దేవతా ఆలయాల నిర్మాణానికి ఒక్కో ఆలయానికి రూ.10 లక్షలు చొప్పున మంజూరయ్యిందన్నారు. అనంతరం ఆలయల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని ప్రజలు సన్మానించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయండి

కణేకల్లు: మండలంలోని పెనకలపాడులో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, పూజారి రామాంజనేయులు, వైస్ సర్పంచు అనిల్‌కుమార్, తిమ్మారెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్ప చౌదరి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, స్థానిక నాయకులు తిమ్మారెడ్డి, సుంకన్న, పెన్నోబులేషు, ఆనంద్, ముత్యాలరెడ్డి, శివన్న, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, పాటిల్ చెన్నకేశవరెడ్డి, హనుమంతరావు, బండి బసవరాజు, చిన్న సర్మస్, పుల్లంపల్లి పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

అజెండాలోని అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం

రాయదుర్గం టౌన్: మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప అధ్యక్షతన సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. తొలుత సమావేశంలో కౌన్సిల్ అజెండా అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. సభ్యుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జీరో అవర్‌లో పలువురు కౌన్సిల్ సభ్యులు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కౌన్సిలర్ పోరాళ్ల గోవిందరాజు, కౌన్సిలర్ బండి అజయ్, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలీబాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నిరుపేదలకు భూ పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

గుమ్మఘట్ట: జగనన్న పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతోందని ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, మండల కన్వీనర్ గౌని లక్ష్మీ కాంతారెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో 66.88 ఎకరాల అసైన్డ్ భూమిని 58 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, గుమ్మఘట్ట రాజు, ఈశ్వరరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, వన్నూరుస్వామి, దేవరాజు, ఎస్.వన్నూరుస్వామి, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముత్యాల హారాల బహూకరణ

కూడేరు: రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లికి చెందిన పప్పూరు పెద్దారెడ్డి అనే భక్తుడు జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలోని శివ పార్వతులకు రూ.లక్ష విలువ చేసే ముత్యాల హారాలు సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త క్రిష్టప్ప, సభ్యులు మెకానిక్ శంకర్ రెడ్డి, పద్మావతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని బాలుడికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామ్‌చరణ్

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం – అనంతపురం రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి రామ్‌చరణ్ గాయపడ్డాడు. వివరాలు..ఉడేగోళానికి చెందిన పోస్టు రాజు, ఇందిరమ్మ కుమారుడు ఇదే గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి చదువుతున్నాడు. ఉదయం పూట రోడ్డు దాటుతుండగా రాయదుర్గం వైపు నుంచి అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనింది. ఈప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్‌కు తరలించారు. వాహనదారుడు కెంచానపల్లి వన్నూరుస్వామికి స్వల్ప గాయాలయ్యాయి. కాగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామ్‌చరణ్ ఈనెల 18 నుంచి పదోతరగతి పరీక్షలు రాయాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళలకు జగనన్న పెద్దపీట

- చేయూత సభలో మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మెల్యే శంకరనారాయణ



మాట్లాడుతున్న అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శంకరనారాయణ





విడపనకల్లులో చేయూత మెగా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, చేయూత సంబరాల సభకు హాజరైన మహిళలు

విడపనకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రాజకీయంగా, ఆర్థికంగా పెద్దపీట వేశారని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. సోమవారం విడపనకల్లులో జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో నాల్గో విడత వైఎస్సార్ చేయూత సంబరాలు ఎంపీపీ కరణం పుష్పావతి అధ్యక్షత జరిగాయి. మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పథకాన్నీ మహిళల పేరిట అమలు చేశారన్నారు. మహిళలు పేరిట ఇంటిపట్టాలు, ఇళ్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గానికి రూ.37 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకున్నారన్నారు. ఒక్క విడపనకల్లు మండలానికి రూ.6 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చిందన్నారు.

పగటి వేషగాళ్లు వస్తారు జాగ్రత్త:

త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయని, పగటి వేషగాళ్ల లాగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మాయమాటలు చెప్పి, ఓట్లు అడగడానికి వస్తారని విశ్వ, శంకరనారాయణ అన్నారు. అలాంటి మోసగాళ్ల అధికారంలోకొస్తే రాష్ట్రం అంధకారమేనని తెలియజేశారు. అక్కచెల్లెమ్మలంతా జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అంతకముందు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ బసన్న, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ కురబ రమేష్, మహిళా కన్వీనర్ రోజా, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు దేశాయ్ చంద్రనాథ్, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, బీసీ సెల్ నాయకులు కురుబ గిరిబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: వెంకటాంపల్లిచిన్నతండాలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూసీఎం జగన్ రైతుల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శీనానాయక్, దాసునాయక్, తిరుమలేష్ నాయక్, వెంకటేష్ నాయక్, ఎర్రిస్వామి, రూప్లనాయక్, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించండి



ఉరవకొండలో చేయూత మెగా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



సభకు పెద్ద ఎత్తున హాజరైన మహిళలు

ఉరవకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని , రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించాలని ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ చేయూత సంబరాల సభ నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ అధ్యక్షతన సభ జరిగింది. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట వేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మహిళలకు ఆత్మగౌరవం పెరిగిందన్నారు. ఇళ్లు లేని ప్రతి మహిళలకు సొంతింటి కల నెరవేర్చాలన్న మంచి ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి స్థలాలు కేటాయించి, పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చారన్నారు. సచివాలయాల ద్వారా అద్భుతమైన సేవలు వలంటీర్లు ఇంటి వద్దకే తీసుకొచ్చారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ లాంటివి కార్యక్రమాలు అద్భుత ఫలితాలు ఇచ్చాయన్నారు. అనంతరం 4,600 మంది లబ్ధిదారులకు రూ.8.62 కోట్లు మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ లలితమ్మ, కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, ఎంపీడీఓ అమృతరాజ్, నాయకులు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, అశోక్‌కుమార్, ఓబన్న, ఆసీఫ్, చెంగల మహేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

విడపనకల్లు: రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీపీ కరణం పుష్పావతి, ఉరవకొండ జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, విడపనకల్లు మండల మహిళా విభాగం కన్వీనర్ రోజా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకులు విడపనకల్లు ఉపసర్పంచు ఓబుళమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ అభివృద్ధికి కృషి



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న కార్యకర్తలు

ఉరవకొండ: ఐదేళ్లలో ఉరవకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక రెండో వార్డు శాంతినగర్‌లో నూతనంగా నిర్మించిన బోర్‌వెల్ సిస్టం ట్యాంకును వార్డు సభ్యులు కణేకల్లు షెహనాజ్, కణేకల్లు రఫీతో కలిసి ప్రారంభించారు. రూ.1.20 లక్షల ఎఫ్ఎఫ్‌సీ నిధులతో నిర్మించిన ట్యాంకు ప్రారంభోత్సవంలో ప్రణయ్‌రెడ్డి మాట్లాడారు. పట్టణంలో నీటి ఎద్దడి పరిష్కరించేందుకు దాదాపు వందకు పైగా నీటి ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. కొలిమి లేవుట్‌లో పీర్ల చావిడి అభివృద్ధికి సహకరిస్తామన్నారు. పంచాయతీ స్థలం 3.5 సెంట్లు కేటాయించాలని సర్పంచ్ లలితమ్మకు సూచించారు. పీర్లచావిడి తీర్మాన పత్రాన్ని నిర్వాహకులు అందుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, కోఆప్షన్ సభ్యులు సలీం, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పార్టీ నాయకులు సతీష్, షమ్ము, తన్వీర్, ఆసీఫ్, రఫీక్, వార్డు సభ్యురాలు షాహెనాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

ఉరవకొండ: పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్తలు సామాజిక వర్గానికి చెందిన చింతలయ్య, సురేష్, మైనార్టీ నాయకుడు ఖాజ తదితరులు సోమవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బలరాం, తేజ, ఆజీజ్, సూరి, హరి, హనుమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

రంజాన్ మాసం వెలుగులు నింపాలి

రాయదుర్గంటౌన్: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకొని ముస్లింలకు సమన్వయకర్త మెట్టుగోవిందరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం అంటే కేవలం ఉపవాస దీక్షలు కాదని, మనిషి ఆకలి విలువ తెలియజేస్తుందన్నారు. ఉపవాస దీక్ష మనిషి దురలవాట్లు, కోపం, ద్వేషం వీడేందుకు అల్లా ప్రసాదించిన గొప్ప అవకాశం అన్నారు. ముస్లింలు నియమ నిష్టలతో చేపట్టే రంజాన్ మాసం వారి జీవితాల్లో వెలుగునిండాలని ఆకాంక్షించారు.

మరోసారి జగన్‌ను సీఎం చేసుకుందాం

- 14,18 వార్డులలో ఎంపీ తలారి రంగయ్య పర్యటన



శంకరప్ప తోట కాలనీలో వృద్ధురాలికి నమస్కరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకుందామని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య కోరారు.సోమవారం పట్టణంలోని స్థానిక 14 వార్డులోని శంకరప్ప తోటకాలనీ, 18వ వార్డులోని కోటవీధిలో ఎంపీ పర్యటించారు. ఈ సందర్భంగా జగనన్నను మరోసారి సీఎం కావడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. అనంతరం ఎంపీ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు.

టీడీపీ,వైఎస్సార్‌సీపీ పాలనకు తేడా గమనించండి

ఎంపీ రంగయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్న పథకాలతో ఎంతో మంచి జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ క్యాలెండర్‌తో పేదలకు మంచి రోజులు వచ్చాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పొందిన లబ్ధి...వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన లబ్ధి తేడాలను ప్రజలు గుర్తించాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, తాలూకా కురబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, ఆయా వార్డుల కౌన్సిలర్లు లక్ష్మన్న, మహాలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్లు అర్చన, ఆంజనేయులు, సీనియర్ నాయకులు సుధీర్, నరేంద్రరెడ్డి, తిరుమల వెంకటేశులు, గోళ్ల సూరి, నరేంద్రరెడ్డి, రామచంద్ర, బిక్కినాగలక్ష్మి హేమ, స్థానిక నాయకులు ఉమాపతి, రవి, గణేష్, వెంకటేశులు, వడ్డే తిమ్మరాజు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం

బ్రహ్మసముద్రం : పేద ప్రజలకు మంచి చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరో సారి గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని కుర్లగుండ , తీటకల్లు , యనకల్లు , కన్నేపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎంపీపీ చంద్రశేకర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధరప్ప , చెలిమేపల్లి ఆంజనేయులు , పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిన్న మల్లికార్జున , నాయకులు శంకరప్ప , రామకృష్ణ, ఎంపీటీసీ బుసప్ప, మంజునాథ, ఎల్లప్ప , శరణప్ప, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడలో ఎణ్ణే రంగనాథేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలను వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు లోకేష్ అన్నదానం చేశారు. వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లి మండలం గాజులపేటకు చెందిన వృషభాలు ప్రథమ బహుమతి, వజ్రకరూరు మండలం చాబాలకు చెందిన చిన్న కుల్లాయప్ప వృషభాలు ద్వితీయ బహుమతి, బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్‌కు చెందిన వృషభాలు తృతీయ బహుమతి, కర్నూల్ జిల్లా పత్తికొండ మండలం పులికొండకు చెందిన మాధవరాజు వృషభాలు నాల్గో బహుమతి, లింగదహాళ్ గ్రామానికి చెందిన వీరస్వామి వృషభాలు ఐదోబహుమతి, విడపనకల్లు మండలం హావలిగికి చెందిన గాదిలింగేశ్వర వృషభాలు ఆరో బహుమతి గెలుచుకున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్, మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ పద్మావతి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి, నాయకులు వన్నూరుస్వామి, గురురాజ్‌గౌడ్, రమేష్, ఉమారాజ్, ఎర్రగుంట కేశవరెడ్డి, యంద్రకాయల వన్నూరప్ప, తిప్పేస్వామి, వీరన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి భారీగా పెరిగిన ఆదాయం



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం: పట్టణంలోని దినసరి మార్కెట్, వారపు సంత, మాంసం దుకాణాల జకాతి వసూళ్ల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన కమిషనర్ కిశోర్ ఆధ్వర్యంలో సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో రూ.3.50 లక్షలు కొందరు, సాల్వేన్సీ సర్టిఫికెట్ ఆధారంగా రూ. 40 వేలు కొందరు మొత్తం 18 మంది రుసుం చెల్లించారు. మొదటి నుంచి నువ్వా–నేనా అన్నట్టు ఉత్కంఠ భరితంగా సాగిన వేలం పాటలో దినసరి మార్కెట్ ను రూ.35.10 లక్షలకు 'అరవింద్‌బాబు' అనే వ్యక్తి దక్కించుకున్నారు. గతేడాది రూ.26.04 లక్షలు పలకగా, ఈ ఏడాది రూ.9.6 లక్షలు అదనంగా ఆదాయం సమకూరింది. వారపుసంత వసూళ్లను రూ.15.20 లక్షలకు పూజారి తిప్పయ్య అనే వ్యక్తి సొంతం చేసుకున్నాడు. గతేడాది రూ.5.58 లక్షలు మాత్రమే ఆదాయం సమకూరింది. జంతువధశాలలను రూ.3.50 లక్షలకు వాల్మీకి పవన్ అనే వ్యక్తి దక్కించున్నాడు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వచ్చే నెల 1 నుంచి వేలంలో హక్కులు పొందిన వారు వసూళ్ల ప్రక్రియ కొనసాగించుకుంటారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, పలు వార్డుల కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివా, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, వేలంపాట దారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కనుకూరు –అనుంపల్లి రోడ్డు మరమ్మతు

శెట్టూరు : కనుకూరు నుంచి అనుంపల్లికి వెళ్లే రోడ్డుకు మరమ్మతు చేయించారు. సోమవారం సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు తొలగించి ,గుంతలకు మట్టి వేయించారు. నాయకులు సిద్దలింగప్ప, చౌడప్ప, కిష్టప్ప, రామాంజనేయులు , దుర్గేష్, శివకుమార్, ధనుంజయ , గురుమూర్తి , గురుస్వామి కుమార్ పాల్గొన్నారు.

సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

కంబదూరు: ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదివించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ సూచించారు. సోమవారం స్థానిక భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాల గల పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. హెచ్ఎం జయలక్ష్మి, ఐఈడీఎస్ఎస్ చిన్న మల్లప్ప, ఉపాధ్యాయు లు లక్ష్మి, ఐఆర్పీలు దేవీక్షప, అరుణ పాల్గొన్నారు.

గొడవలు పడితే చర్యలు

కూడేరు: త్వరలో ఎన్నికలు జరగనున్నాయని, అనవసరంగా గ్రామాల్లో ఎవరైనా గొడవలు పడితే చర్యలు తప్పవని సీఐ శివరాముడు హెచ్చరించారు. సోమవారం కూడేరులో పారామిలటరీ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు కవాతు నిర్వహించారు.

పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు

గుమ్మఘట్ట: పరిమితికి మించి ఒకచోట నుంచి మరోచోటకు ప్రయాణికులను తరలించొద్దని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు. వేపులపర్తి క్రాస్ వద్ద పలు ఆటో డ్రైవర్లకు సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు.

దరఖాస్తుల ఆహ్వానం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కేజీబీవీలో 6,7,8 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ కోర్సుల్లో 2024–25 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్లకు ఆన్‌లైయిన్ దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ మల్లారెడ్డి సోమవారం ప్రకటనలో కోరారు. ఏప్రెల్ 11 లోపు జ్ఞ ఐటః//ౄ ఇజుజ ఛీౄ ఇభిజటట.జీ‹ వైబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు టోల్‌ఫ్రీ నంబర్ 18004258599 కాల్ చేయాలన్నారు.

సంఘాల బలోపేతానికి కృషిచేయండి

వజ్రకరూరు: మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని వైకేపీ ఏసీ రవీంద్రబాబు సూచించారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో వీఓఎలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, సీసీలు ఓబుళేసు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యలగలవంకలో చర్చి ప్రారంభం

బెళుగుప్ప: యలగలవంకలో చర్చిని పాస్టర్లు, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ చల్లా కిశోర్ చౌదరి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 30న ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రపంచ శాంతి కోసం అన్ని చర్చిలలో నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు. పాస్టర్‌లు జేమ్స్ నాయక్, రాజశేఖర్ చౌదరి, ఆశీర్వాదం, స్వరూప్, జోసెప్, సెలినా చౌదరి, ప్రెస్కిల్లా పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలని వినతి

రాయదుర్గం: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో కాలనీలతోపాటు, మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించాలని ఎంఐఎం అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్ కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కిశోర్‌కు ఎంఐఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. దాదాపీర్, హుజేఫా పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటకు నిప్పు

రాయదుర్గం (డీ హీరేహాళ్): డీహీరేహాళ్ మండలంలోని కాదలూరు వలంటీర్ యల్లప్పకు చెందిన మొక్కజొన్న పంటకు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం నిప్పంటించారు. దీంతో 3.50 ఎకరాల్లోని కుప్పచేసిన మొక్కజొన్న కంకులు కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.3 లక్షలకు పైగా నష్టపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

14న చేయూత సభ

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరగాల్సిన వైఎస్సార్ చేయూత సభ, రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాలు వాయిదా పడినట్లు ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 14న పదిగంటలకు కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

గుండె పోటుతో ఆశ కార్యకర్త మృతి

శెట్టూరు : తిప్పనపల్లిలో ఆశ కార్యకర్త శాంతమ్మ (50) గుండెపోటుతో మృతి చెందింది. ఆదివారం అర్ధరాత్రి శాంతమ్మకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా, మార్గం మధ్యలో మృతిచెందింది. శాంతమ్మ మృతదేహానికి వైద్యులు వేణు కార్తికేయ, అరుణ సాయి నివాళులర్పించారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

రాయదుర్గం రూరల్: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని తప్పకుండా అమలు చేయాలని ఈఆర్ఓ కరుణకుమారి తెలిపారు.సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఎంసీసీ బృందం, ఫ్లైయింగ్ స్క్వాడ్ , వీఎస్ బృందం, వీడియో వీవింగ్ టీం బృందాలకు మాస్టర్ ట్రైనర్స్ ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పర్యవేక్షణ చేయాలన్నారు. మాస్టర్ ట్రైనీలు ఇక్బాల్ , శ్యాంసన్, గోపాల్ రెడ్డి, యూసుఫ్ బాష, తిప్పేస్వామి, నాగరాజు, పాండురంగ, ముక్కణ్ణ అధికారులకు ఎన్నికల్లో పాటించాల్సిన విధులపై తెలియజేశారు. ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పరిపాలనాధికారులు, ఈఓపీఆర్డీ, ఆర్ఐలు, డీటీలు, ఈడీటీ సుజాత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి

కణేకల్లు: మండలంలోని 43 ఉడేగోళం గ్రామానికి చెందిన కురుబ రామచంద్రప్ప (68) బళ్లారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రామచంద్రప్ప రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు బళ్లారి విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతిచెందాడు. వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, మాజీ సర్పంచు లోకేష్‌గౌడ్, మల్లికార్జున, వేమన, మారెంపల్లి మారెన్న తదితరులు రామచంద్రప్ప మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

మీ హయాంలో ప్రత్యేక హోదా గుర్తుకు రాలేదా?



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: మీ తండ్రి చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా గుర్తుకు రాలేదా? అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించారు. కళ్యాణదుర్గంలో లోకేశ్ శంఖారావం సభలో ఎంపీ తలారి రంగయ్యపై చేసిన వ్యాఖ్యలను నాయకులు ఖండించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే గోపాల్, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, సీనియర్ నాయకుడు సుధీర్, కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, పరంధామరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎంపీగా తలారి రంగయ్య జిల్లాలో అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయించారన్నారు. తరిమెల నుంచి పెన్నా నదిలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.76 కోట్లు వెచ్చించారన్నారు. కిసాన్ రైలును ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలో శ్మశాన వాటికలు, తాగునీటి కోసం బోర్ల తవ్వకంతోపాటు టుంకూరు, కళ్యాణదుర్గం రైల్వే లైన్ కోసం ఏకంగా రూ.240 కోట్లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. టీడీపీ ఎంపీలుగా ఉన్న జేసీ దివాకర్‌రెడ్డి, కాలవ శ్రీనివాసులు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

ఆదరణ చూసి ఓర్వలేకే లోకేష్ విమర్శలు



వజ్రకరూరులో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రకరూరు: నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విమర్శలు చేశారని, వాస్తవాలు తెలుసుకోకుండా కేవలం ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి విమర్శలు చేయడం సరికాదని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, బీసీసెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష్ తదితరులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. విశ్వేశ్వరరెడ్డి కుటుంబానికి జిల్లాలోనే గుర్తింపు ఉందన్నారు. టీడీపీ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న విశ్వేశ్వరరెడ్డి ప్రజాసమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. నియోజకవర్గంలోని హంద్రీనీవా ద్వారా 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని దీక్షలు చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత హంద్రీనీవా ద్వారా అనేక చెరువులకు నీరు అందేలా కృషి చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం సీఎం వైఎస్ జగన్‌ను కోరారరన్నారు. ఉరవకొండలో ఎవరు అవినీతిపరులో ప్రజలకు బాగా తెలుసునన్నారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు కేవలం ఎన్నికలు దగ్గర పడినప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకొస్తే ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. సమావేశంలో సర్పంచు మోనాలిసా, మండల కార్యదర్శి నల్ల బోతులరాజు, గడేహోతూరు సర్పంచు సురేంద్ర, గ్రామ సచివాలయ కన్వీనర్ పార్వతి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.